బహిరంగ వేలం ఆదాయం రూ 3,93,500

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 9: మహా శివరాత్రిని పురస్కరించుకొని మార్చి 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు బుగ్గ రాజరాజేశ్వరాలయం వద్ద జరిగే జాతరలో ఏర్పాటు చేయనున్న దుకాణాల కోసం నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా రూ.3,93,500 ఆదాయం చేకూరినట్లు ఎండోమెంట్ అధికారి జీ. బాపిరెడ్డి తెలిపారు. తైబజార్ వేలాన్ని త్వరలోనే నిర్వహిస్తామని చెప్పారు.

11న వీజీ సెట్ ప్రవేశపరీక్ష

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 9: తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 11న ఐదవ తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కాసిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ తెలిపారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 9: బెల్లంపల్లి కాల్‌టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రైలు పట్టాలపై శుక్రవారం ఉదయం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి హజ్రత్‌నిజాముద్దీన్ వెళ్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ కింద పడి బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్‌బస్తీకి చెందిన జాడి రవి అలియాస్ ముత్తుస్వామి (46) ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వేహెడ్ కానిస్టేబుల్ కే సురేశ్‌గౌడ్ తెలిపారు. రవి మద్యానికి బానిసై అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని అతని భార్య జాడి రాణికి అప్పగించినట్లు తెలిపారు. కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ చెప్పారు.

11 ఇసుక ట్రాక్టర్ల సీజ్

పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 9 : చెన్నూర్ పట్టణంలోని బతుకమ్మ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టణ సీఐ రవీందర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న 11 ట్రాక్టర్లను తరలించినట్లు తెలిపారు.

ముళ్ల పొదల తొలగింపు

కన్నెపల్లి, ఫిబ్రవరి 9 : కన్నెపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ముత్తాపూర్ నుంచి నాయకుడిపేట గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను జేసీబీతో తొలగించారు. పోలీసులను వాహనదారులు అభినందించారు.

12న సైన్స్ పోటీలు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 9 : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించాల్సిన పోటీలను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంఈవోలు, మండల స్థాయిలో ఎంపికైన పాఠశాలల హెచ్ ఎంలు గమనించాలన్నారు. సోమవారం ఉదయం పది గంటలకు 18 మండలాల నుంచి నాలుగు విభాగాల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 72 మంది విద్యార్థులు సైన్స్ సెంటర్‌లో హాజరయ్యేలా ఆయా పాఠశాల హెచ్ఎంలు చూడాలని ఆయన కోరారు.

మహరాజశ్రీ ప్రిన్సిపల్ గోదావరిఖని జూనియర్ సివిల్ న్యాయమూర్తి
O.S. No. 11/2024
వీరి మధ్య
1) బర్రె ప్రవంతి &...
2) బర్రె దుర్గ భవన్
.....వాది
మరియు
1) ది జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్, మందమర్రి ఏరియా
2) ది కాలరీ మేనేజర్, కాసీపేట-2 ఇంక్లైన్, మందమర్రి ఏరియా, సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్,
3) ది సీ.ఎం.డీ.ఎఫ్. ఆఫీస్, గోదావరిఖని బ్రాంచ్
4) To whom so ever it may concern
...ప్రతి వాదులు
మొదటి వాది అయిన ప్రవంతి గారి వివాహము తేది: 08-03-2015 నాడు బర్రె శ్రీధర్ గారితో హిందు సాంప్రదాయ ప్రకారం జరిగినది. వీరికి రెండవ వాది అయిన దుర్గ భవన్ జన్మించాడు. అయితే బర్రె శ్రీధర్ సింగరేణిలో జనరల్ మజ్దూర్‌గా ప్రతి వాది అయిన నెం. 2 గనిలో పని చేసినాడు. ఇతనికి ఈసీ నెం. 02383331. అయితే బర్రె శ్రీధర్ గారు తేది: 10-12-2023 నాడు అనారోగ్యంతో చనిపోయినాడు. అయితే బర్రె శ్రీధర్ భార్య అయిన వాది నెం. 1 గారు సింగరేణి కంపనీని ఆశ్రయించి తన భర్త మరణాంతరము తనకు రావాల్సిన బెనిఫిట్స్ మరియు కారుణ్య నియామకం క్రింద సింగరేణి ఉద్యోగం కావాల్సిన ప్రతి వాది నెం. 2 కు దరఖాస్తు చేసినారు. అయితే బర్రె శ్రీధర్ బ్రతికి ఉన్న రోజుల్లో నామినీగా తన కుటుంబ సభ్యుల పేర్లు సర్వీసు రికార్డుల్లో వ్రాయించలేదు. కేవలం బర్రె శ్రీధర్ తన తండ్రి పేరు దుర్గయ్యను మాత్రమే సింగరేణి రికార్డు వ్రాయించినారు. కానీ దుర్గయ్య కూడా గతంలో మరణించినారు. కావున ప్రతి వాది నెం. 2 గారు తేది: 18-01-2024 రోజున వాది గారికి ఒక లెటర్ వ్రాత పూర్వకంగా ఇచ్చినారు. కోర్టు నుంచి డిక్రీ తీసుకరమ్మన్నారు. కావున వాది గారు పైన పేర్కొన్న కోర్టులో ఈ దావా వేసినారు. అయితే కోర్టు వారు పేపర్ ద్వారా బహిరంగ ప్రకటన ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినారు. కావున బర్రె శ్రీధర్‌కు సంబంధించి వారసులు, ఇతరులు ఎవరైనా ఉన్న కూడా తమ అభ్యంతరాలను వ్యక్తపర్చవచ్చును. ఆలాగే తేది: 01-03-2024 రోజున ఉదయం 10.30 గంటలకు పైన పేర్కొన్న కోర్టులో నేరుగా కానీ, న్యాయవాది ద్వారా కానీ వచ్చి తప్పకుండా హాజరు కాగలరని ఈ ప్రకటన పేపర్‌లో ఇవ్వడం జరిగినది. ఇతరులు ఆ తదుపరి ఎలాంటి అక్షేపణలు చెప్పినా చెల్లనేరవు.
సం/- కిలిశెట్టి సదన్ కుమార్, గూడెవు వెంకటేష్
న్యాయవాదులు, గోదావరిఖని, సెల్: 98499 52580

అవకాశం ఇచ్చారు..అభివృద్ధి చేయాలి

• మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 9 : మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు ఇచ్చిన అవకాశాన్ని నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేశ్, నస్పూర్ చైర్మన్ సుర్కిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజితను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీరు, సాగునీరు సమస్యతో పాటు విద్యుత్, విద్య, వైద్యం తదితర ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, సూచించారు. గోదావరి నది మీద కరకట్టలు నిర్మిస్తామని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జిల్లాకు 2.1 టీఎంసీ నీరందేలా చూస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు. మంచిర్యాలలో కొత్త మున్సిపాలిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అంతకు ముందు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తీశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్ల సత్యనారాయణ, ఒడ్డె రాజమౌళి, మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



మంచిర్యాల, నస్పూర్ చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

ఎల్ వోసీలు అందజేత ..

అనారోగ్యంతో బాధపడుతున్న ముగ్గురికి రూ.4 లక్షల విలువైన ఎల్వోసీలను నస్పూర్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల సన్మాన సభలో ఎమ్మెల్యే పీఎస్ఆర్ అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే 13 మందికి ఎల్వోసీలు అందజేశామన్నారు. శుక్రవారం లక్షా 50 వేల ఎల్వోసీలు లక్షెట్టిపేటలోని చందారానికి చెందిన పూదరి బుచ్చవ్వ, మంచిర్యాలలోని జన్మభూమి నగర్‌కు చెందిన ఎం రమేశ్, లక్ష రూపాయల ఎల్వోసీని పట్టణంలోని హమాలీవాడకు చెందిన తోటపల్లి రవి కుటుంబ సభ్యులు అందుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

వేమనపల్లి, ఫిబ్రవరి 9 : వేమనపల్లి మండలంలోని సుంపుటం, గొర్లపల్లి, నాగారం, జక్కెపల్లి, బుయ్యారం, సూరారం గ్రామాల్లో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జడ్పీటీసీ ఆర్. స్వర్ణలత, ఎంపీటీసీ సంతోష్‌కుమార్ భూమిపూజ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వా రా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.15 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాబీర్ అలీ, వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, ఎంపీటీసీ ఆరె చంద్రకళ, మాజీ సర్పంచ్ గాలి మధు, మాజీ ఎంపీటీసీ నైతం శంకర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మధుకర్‌గౌడ్, చంద్రశేఖర్, కిష్టయ్య, పురుషోత్తం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

71బీపీఎల్09

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ

రైస్ మిల్లర్లు లక్ష్యాలను పూర్తి చేయాలి

• కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ఫిబ్రవరి 9 : జిల్లా రైస్‌మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవోలు రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్‌తో కలిసి తహసీల్దార్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు వాటి సామర్థ్యానికి అనుగుణంగా లక్ష్యాలు కేటాయించగా 73 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. అలసత్వం, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 2022-23 ఖరీఫ్‌కు సంబంధించి సీఎస్సీ కింద 17058 మెట్రిక్ టన్నుల రారైస్, రైస్ మిల్లులకు కేటాయించగా 16,836 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎఫ్‌సీఐ కింద 33,171 మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేటాయించగా 17,692 మెట్రిక్ టన్నుల సీఎంఆర్, 29,225 మెట్రిక్ టన్నుల రారైస్ కేటాయించగా 24,367 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ పూర్తయిందన్నారు. మండలాల వారీగా ప్రతి రోజూ పురోగతిని పరిశీలిస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

వాన నీటిని ఒడిసి పట్టడంపై అవగాహన

హాజీపూర్, ఫిబ్రవరి 9 : వాన నీటి పొదుపుపై మండల వ్యవసాయ విస్తారణ అధికారులకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన నీటిని ఒడిసి పట్టడం కార్యక్రమానికి నీటి, భూమి యాజమాన్య, శిక్షణ, పరిశోధన సంస్థ సహాయకులు సునీత, జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి హాజరయ్యారు. శుక్రవారం మండలంలోని గుడిపేట రైతు వేదికలో ఆమె మాట్లాడుతూ రైతులు పొలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వాన నీరంతా భూమిలో ఇంకిపోయేలా చూడాలన్నారు. బిందు తుంపర సేద్యం అలవాటు చేసుకోవాలన్నారు. వాతావరణ మార్పులతో నీటి పరిరక్షణ ద్వారా లాభసాటి వ్యవసాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరీశ్, సుబ్బారావు, ఏఈవో పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న సామాజిక సంక్షేమ సంఘం

జన్నారం, ఫిబ్రవరి 9 : మండలంలోని రోటిగూడకు చెందిన సామాజిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని 20 మంది కుటుంబాలకు రూ.50 వేల విలువైన నిత్యావసర వస్తువులను సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనివాస్, సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెపూరి గోపాల్, పీ శ్రీనివాస్, జీ సత్తయ్య, ఓ మల్లేశ్, శ్రీనివాస్, రాజా రెడ్డి, కమలాకర్, రామన్న గోపాల్, తిరుపతి పాల్గొన్నారు.

క్రీడాకారుడికి చేయూత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 9 : జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన తిర్యాణి మండలంలోని పంగిడి మాదర ఆశ్రమ పాఠశాల సాయి ప్రసాద్‌కు బెల్లంపల్లి తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాక్‌షూట్, షూస్ అందించారు. ఈ నెల 12న గుజరాత్ లో జరిగే పోటీలకు సాయిప్రసాద్ పాల్గొననున్నాడు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజం, రామన్న, శ్రీనివాస్, రమేశ్, రాజ్‌కుమార్, సంజీవ్, వెంకటరాజం, రాజు పాల్గొన్నారు.

ల్యాబ్ మెటీరియల్ పంపిణీ

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 9 : మంచిర్యాల మహిళా తరంగిణి(మమత) ఆధ్వర్యంలో శుక్ర వారం సాయంత్రం రాజీవ్‌నగర్‌లోని కేజీబీవీకి రూ. 12,270 విలువైన ల్యాబ్ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మమత ఫౌండర్స్ గోనె భాగ్యలక్ష్మి, ఇందిరా, అధ్యక్షుడు శ్రీదేవి గౌడ్, సెక్రటరీ పద్మారెడ్డి, అడ్వైజర్ చిదానందకుమారి, జ్యోత్స్నా చంద్రదత్, కోశాధికారి ఆర్ భాగ్యలక్ష్మి, కళాశాల ఎస్వో స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, ఫిబ్రవరి 9 : దండేపల్లి మండలంలోని మామిడిపెల్లికి చెందిన పదో తరగతి చదువుతున్న నీలేశ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వారిది పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు మానవత దృక్పథంతో పెరిక సంఘం మండల అధ్యక్షుడు ఆర్థిక సాయంగా రూ.5వేలను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం రాజయ్య, స్థానిక నాయకులు మహేందర్, రమేశ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు ప్రోటీన్ ఫుడ్ పంపిణీ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 9 : నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కే సమత ఆధ్వర్యంలో సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు గర్భిణులకు ప్రొటీన్ ఫుడ్ అందజేశారు. సత్యసాయి సేవా సమితి మహిళా కన్వీనర్ ఏ ఉమారాణి, కో కన్వీనర్ ఆర్ లక్ష్మి, బాల వికాస్ కన్వీనర్ టీ సుజాత 25 మంది గర్భిణులకు ప్రొటీన్ ఫుడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రమ, కో కన్వీనర్ లావణ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీఈటీ

నెన్నెల, ఫిబ్రవరి 9 : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పీ చంద్రశేఖర్ రెడ్డి, పీఈటీ సాంబమూర్తి తెలిపారు. ఈ నెల 7న సీసీసీ లోని ఓల్డ్ బ్లూబర్డ్ పాఠశాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో నాయిని శ్రీజ, పడిగెల వైష్ణవి, మంచర్ల అంజలి, గంట వైష్ణవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ విద్యార్థినులు ఈ నెల 16 నుంచి 19 వరకు సూర్యపేట జిల్లా మల్లారెడ్డిగూడెంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

ఇబ్బందికర పోస్టులు పెడితే చర్యలు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 9 : వాట్సాప్ గ్రూపుల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చెన్నూర్ పట్టణ సీఐ కే.రవీందర్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పీఎంకు పోస్టు కార్డులతో వినతి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 9 : పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సమీపంలోని పోస్టాఫీసులో కార్డులను పోస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా న్యాయమైన బీసీల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, శ్రీపతి రాములు, రాసమల్ల కుమార్, కొంతం రాజు, బోరె శేఖర్, కీర్తి భిక్షపతి, ఆరెందుల రాజేశం, అంకం సతీశ్, అందె సంతోష్, వెంకటేశ్వర్ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీడియో, ఫొటోగ్రాఫర్లు నిష్పక్షపాతంగా పని చేయాలి

• అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్

నస్పూర్, ఫిబ్రవరి 9 : రాబోయే లోక్‌సభ ఎన్నికలు 2024లో విధులు కేటాయించబడిన వీడియోగ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో వీడియో, ఫొటోగ్రాఫర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహించే వీడియో, ఫొటోగ్రాఫర్లు విధులపై జవాబుదారితనంతో వ్యవహరించాలని సూచించారు. వీడియో సర్వైలెన్స్, స్టాటిటిక్స్ సర్వే లెన్స్, ప్లైయింగ్ స్క్వాడ్ టీం, అకౌంటింగ్ ఇతర బృందాలను నియమిస్తామని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ కోసం ఫొటో, వీడియోగ్రాఫర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పక్షపాతం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రచారం చేపట్టే కార్యక్రమాల ప్రతి అంశాన్నీ చిత్రీకరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

11న పద్మశాలీ వివాహ పరిచయ వేదిక

హాజీపూర్, ఫిబ్రవరి 9 : ఈ నెల 11న వరంగల్‌లోని పోచమ్మ మైదాన్ రత్న హోటల్ ఎదురుగా ఉన్న సీఅండ్‌డీ అసోసియేషన్ హాల్‌లో మధ్యాహ్నం 11 గంటలకు పద్మశాలీ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు పొన్న మల్లయ్య తెలిపారు. వివరాలకు 97043 60703 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

గుణాత్మమైన విద్య అందించాలి

• డీఈవో యాదయ్య

దండేపల్లి(లక్షెట్టిపేట), ఫిబ్రవరి 9 : గుణాత్మకమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడూ కృషి చేయాలని డీఈవో యాదయ్య అన్నారు. లక్షెట్టిపేట మండలంలోని మిట్టపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కృష్ణమోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థితో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

ఐపాస్ పుస్తకాల ఆవిష్కరణ

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 9 : ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారు చేసిన పదవ తరగతి ఇంగ్లిష్ వర్క్ బుక్‌ను శుక్రవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో యాదయ్య ఆవిష్కరించారు. ఈ వర్క్‌బుక్ తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు సంపాదించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లా ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంబోజు సత్తయ్య మాట్లాడుతూ ఈ వర్క్‌బుక్ జిల్లాలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో పంపిణీ చేస్తామన్నారు. దీన్ని రాష్ట్ర ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారు చేసి ముద్రించారన్నారు. ఈ నెల 13న స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటీషన్లు జడ్పీ గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా బాడీ అధ్యక్షుడు సత్తయ్య పత్తి, అశోక్, హరిప్రసాద్, శారీక్, ఏసీజీ దామోదర్, కో ఆర్డినేటర్లు సత్యనారాయణ మూర్తి, చౌదరి, శ్రీనివాస్, రాజ్ కుమార్ తదితరులున్నారు.

నియమాలు పాటించాలి

దండేపల్లి, ఫిబ్రవరి9: ట్రాఫిక్ నియమాలు పాటించాలని మంచిర్యాల అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ అన్నారు. దండేపల్లి మండలంలోని మేదరిపేటలో రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 9: రామకృష్ణాపూర్‌లోని తవక్కల్ పాఠశాలలో మంచిర్యాల రేపల్లెవాడ రోడ్ ప్రైవేట్ (అదాని గ్రూప్) వారి ఆధ్వర్యంలో కంపెనీ డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఎంఆర్ఆర్‌పీఎల్ సేఫ్టీ మేనేజర్ ప్రేమ్‌రావు, సూరజ్, హై వే పెట్రోలింగ్ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ పిల్లలకైతే ఇలాంటి భోజనమే పెడతారా?

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి
- ముల్కల్ల సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల తనిఖీ
- ప్రిన్సిపాల్, సిబ్బంది తీరుపై ఆగ్రహం
- వారంలోగా నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

బియ్యాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హాజీపూర్, ఫిబ్రవరి 9 : ముల్కల్ల గ్రామంలోని సాంఘిక, సంక్షేమ పాఠశాల, కళాశాలలో పురుగుల అన్నం పెడుతున్నారంటూ రెండు రోజుల క్రితం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ (రెవెన్యూ), డీఆర్‌డీవో శేషాద్రితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, డైనింగ్ హాల్, వాష్ రూమ్‌లు, తరగతి గదులను పరిశీలించారు. 40 మంది విద్యార్థులున్న గదిలో ఒకే ట్యూబ్‌లైట్ ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. వాష్ రూమ్స్ అపరిశుభ్రతపై శానిటేషన్‌పై సిబ్బందిని మందలించారు. కిచెన్‌లో కుళ్లిన కూరగాయలను పరిశీలించి కాంట్రాక్టర్‌పై మండిపడ్డారు. మీ పిల్లలకైతే ఇలాంటి భోజనమే పెడతారా అంటూ ప్రిన్సిపాల్ మోహన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేని కూరగాయలను వండి పెడుతున్నారని, మెనూ ప్రకారం చికెన్ పెట్టడం లేదని, పెట్టినప్పుడు రెండు ముక్కలు వేసి పులుసు పోస్తున్నారని, తమకు చదువు కూడా సరిగా చెప్పడం లేదని, తమతో పనులు చేయిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆయన.. విద్యార్థుల పొట్టకొట్టి ఏం సంపాదిస్తావంటూ ప్రిన్సిపాల్‌పై మండిపడ్డారు. ప్రిన్సిపాల్, కిచెన్ నిర్వాహకులు పొంతన లేని సమాధానం చెప్పడంతో.. నేనేమీ పిల్లవాడిని కాదంటూ వారిపై మరింత అసహనం వ్యక్తం చేశారు. ఆర్సీవో స్వరూప, ప్రిన్సిపాల్, సిబ్బందిని నిలదీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, మెరుగైన విద్యను అందించాలని, పిల్లలతో పనులు చేయించరాదని హెచ్చరించారు. అనంతరం ముల్కల్ల , దొనబండ ప